ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 11.08.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్‌సభ ఈరోజు పన్ను చట్టాల సవరణ బిల్లు 2025, ఆదాయపు పన్ను నం.2 బిల్లు 2025ను - మూజువాణి ఓటుతో ఆమోదించింది.
2. దేశంలో 35 లక్షల మందికి పైగా రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద క్లెయిమ్ చెల్లింపులు జరిగాయి.
3. పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం వివిధ పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక రంగం అభివృద్ధి కోసం – కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తోంది.
4. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే 72 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

--------------------

## REV. EVE. PAR-ADJOURN

లోక్‌సభ ఈరోజు పన్ను చట్టాల సవరణ బిల్లు 2025, ఆదాయపు పన్ను నం.2 బిల్లు 2025ను - మూజువాణి ఓటుతో ఆమోదించింది. బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ, ఇతర అంశాలపై ప్రతిపక్ష సభ్యుల నిరసనల మధ్య కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ చట్టాలను ప్రవేశపెట్టారు. ఆదాయపు పన్ను నం.2 బిల్లు 2025, ఆదాయపు పన్నుకు సంబంధించిన చట్టాన్ని ఏకీకృతం చేసి సవరించడానికి ఉద్దేశించబడింది. పన్ను చట్టాల సవరణ బిల్లు 2025 - ఆదాయపు పన్ను చట్టం 1961, ఆర్థిక చట్టం 2025లను సవరిస్తుంది.

రెండవసారి వాయిదా తర్వాత సాయంత్రం 4 గంటలకు సభ సమావేశమైనప్పుడు, రెండు బిల్లులను పరిశీలన, ఆమోదం కోసం చెపట్టారు. కానీ బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ

అంశంపై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడం ప్రారంభించారు. గందరగోళం మధ్య, పన్ను చట్టాల సవరణ బిల్లు 2025, ఆదాయపు పన్ను నం.2 బిల్లు 2025లకు సభ ఆమోదం తెలిపింది. తర్వాత లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. రెండవ వాయిదా తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు రాజ్యసభ సమావేశమైనప్పుడు - మర్చంట్ షిప్పింగ్ బిల్లు 2024ను ఆమోదించింది. గోవా రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాలలో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్వ్యవస్థీకరణ బిల్లు 2025 కు కూడా ఆమోదం తెలిపింది. అనంతరం ప్రత్యేక ప్రస్తావనలను చర్చకు చేపట్టింది. దీనిలో సభ్యులు ప్రజా ప్రాముఖ్యత గల అంశాలను లేవనెత్తారు. ఆ తర్వాత సభను రేపటికి వాయిదా వేశారు.

**NSD**

-------------------

**EVE SHIVRAJ - CROP INSURANCE**

దేశంలో 35 లక్షల మందికి పైగా రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద క్లెయిమ్ చెల్లింపులు జరిగాయి. ఇందులో రాజస్థాన్‌లోని 9 లక్షల 70 వేల మంది రైతులకు 1,400 కోట్ల రూపాయల మొత్తాన్ని బదిలీ చేశారు. ఈ రోజు రాజస్థాన్‌లోని ఝుంఝునులో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ మొత్తాన్ని బదిలీ చేశారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పంటల బీమా పథకంలో విస్తృతమైన సంస్కరణలు తీసుకొచ్చిందని, దాని ఫలితంగా ఇప్పుడు పంట నష్టం జరిగినా ప్రతి రైతుకు బీమా క్లెయిమ్ వస్తుందని అన్నారు. 2016 నుండి ఇప్పటివరకు దేశంలోని రైతులు పంటల బీమా క్లెయిమ్ రూపంలో 2 లక్షల 12 వేల కోట్ల రూపాయలకు పైగా మొత్తాన్ని అందుకున్నారని ఆయన అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం ద్వారా వారిని సంపన్నులను చేయడానికి ప్రభుత్వం నిరంతరం నిర్ణయాలు తీసుకుంటోందని చౌహాన్

అన్నారు. నాణ్యత లేని ఎరువులు, విత్తనాలు అమ్మేవారిని కేంద్ర మంత్రి హెచ్చరించారు. రైతులను మోసం చేసే వారిని వదిలిపెట్టబోమని అన్నారు. నాణ్యత లేని ఎరువులు, విత్తనాలు తయారు చేసి అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి త్వరలో కొత్త చట్టాన్ని తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

**SB-Shivraj Singh Chauhan**

**NSD**

-------------------

**PARLIAMENT- KHADSE-GOYAL**

పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకుంటున్నందుకు ప్రతిపక్షాలను యువజన వ్యవహారాలు, క్రీడల సహాయ మంత్రి రక్షా ఖడ్సే విమర్శించారు. లోక్‌సభ ఈరోజు ఆమోదించిన జాతీయ క్రీడా పాలన బిల్లు 2025, జాతీయ డోపింగ్ నిరోధక సవరణ బిల్లు 2025 - క్రీడలు, దేశ భవిష్యత్తు తరాలకు కీలకమైనవని ఆమె అన్నారు. బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పై ప్రతిపక్ష ఎంపీలు - నిరాధారమైన వివాదాన్ని సృష్టించారని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ ఆరోపించారు. ఎన్నికల కమిషన్ తన విధిని నెరవేర్చాలని ప్రతిపక్షాలు కోరుకోవడం లేదని ఆయన అన్నారు. ప్రతిపక్ష ఎంపీలలో ఎవరూ ఎటువంటి చర్చను కోరుకోవడం లేదని లేదా నిర్మాణాత్మక ఫలితంపై నమ్మకం ఉంచడం లేదని గోయల్ అన్నారు.

**NSD**

-------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**---------------------------**

**KIRAN RIJIJU**

ఎలక్షన్ కమిషన్, సుప్రీంకోర్టు వంటి రాజ్యాంగ సంస్థల ప్రతిష్టను ప్రతిపక్షం దెబ్బతీస్తోందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుపై ఆరోపించారు. న్యూఢిల్లీలో ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, 30 మంది ప్రతిపక్ష ఎంపీలు తమ ఆందోళనలను తెలియజేసేందుకు తమను కలుసుకోవడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇచ్చినప్పటికీ, వారు దానికి అంగీకరించకుండ, నిరసన తెలుపుతున్న ఎంపీలందరినీ పిలవాలని కోరడం సమంజసం కాదని రిజిజు అన్నారు.

**NSD**

-------------------

**EC**

తెలంగాణలో ముఖ్య ఎన్నికల అధికారి తెలంగాణకు సంబంధించి తమ వద్ద నమోదైన 13 గుర్తింపు లేని రాజకీయ పార్టీలను జాబితా నుండి తొలగించారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల అధికారి ఈరోజు హైదరాబాద్‌లో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ 13 పార్టీలు భారత ఎన్నికల సంఘం గతంలో జాబితా నుండి తొలగించిన పార్టీలలో భాగంగా ఉన్నాయి.

**DESK**

------------------------

**Rajiv Gandhi Civils Abhaya Hastham**

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు దోహదం పడుతూ, మానవీయ కోణంలో పని చేస్తే అధికారుల జీవతం సార్ధకం అవుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కార్యక్రమం కింద సివిల్స్ లో ర్యాంకు సాధించిన 178 మందికి ఉప ముఖ్యమంత్రి లక్ష రూపాయిల చొప్పున చెక్కులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సివిల్స్ అభ్యర్థులు ఎన్ని సవాళ్ళనేదుర్కొన్నా, ఆ ప్రయత్నంలో సవాలును సామాజానికి ఉపయోగపడేలా ముందడుగు వేయాలని సూచించారు. మానవ వనరుల నైపుణ్యం రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఉపయోగపడుతుందనీ, ఆ

దిశగా సివిల్స్ కు తయారవుతున్న అభ్యర్థులకు చేయూతగా ఆర్థిక వనరులను సమకూరుస్తున్నట్లు చెప్పారు.

**BYTE DY. CM BHATTI**

**DESK**

------------------------

**TOURISM**

పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం, కేంద్ర మంత్రిత్వ శాఖ'స్వదేశ్ దర్శన్ 'స్వద్ దర్శన్ 2.0 'ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ (CBDD)' వంటి వివిధ పథకాల ద్వారా తెలంగాణతో సహా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక రంగం అబివృద్ధి కోసం కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ శాఖ పౌర విమానయాన మంత్రిత్వ శాఖతో కలిసి పనిచేస్తోంది. ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలకు, అధిక సామర్థ్యం ఉన్న గుర్తింపు లేని గమ్యస్థానాలకు విమాన అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది.

**NSD**

---------------------------

**WEATHER**

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే 72 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయి. భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కొమర భీమ్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, పెద్దపల్లి, యాదాద్రి భువనగరం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**DESK**

--------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------

**REV. EVE. PAR-ADJOURN**

**The Lok Sabha has passed the Taxation Laws (Amendment) Bill, 2025 and the Income-Tax (No.2) Bill, 2025 with a voice vote today. Union Finance Minister Nirmala Sitharaman moved these legislations amidst protests by the opposition members over the Special Intensive Revision exercise in Bihar and other issues.**

**The Income-Tax (No.2) Bill, 2025, is intended to consolidate and amend the law relating to income-tax, while the Taxation Laws (Amendment) Bill, 202,5 will further amend the Income-tax Act, 1961 and the Finance Act, 2025.**

**When the House met at 4 PM after the second adjournment it took up the two bills for consideration and passage. But the opposition members started sloganeering, demanding a discussion on the Special Intensive Revision exercise in Bihar. Amid din, the House gave its nod to the Taxation Laws (Amendment) Bill, 2025 and the Income-Tax (No.2) Bill, 2025. After completing the business, the Lok Sabha was adjourned for the day.**

**When the House met after the first adjournment at 2 PM, it took up legislative business and started discussion on the National Sports Governance Bill, 2025 and the National Anti-Doping (Amendment) Bill, 2025. The House passed the two legislations amid din. Later, the Presiding Officer adjourned the House till 4 PM.**

**When the Rajya Sabha met afterthe second adjournment at 3 PM, it passed the Merchant Shipping Bill 2024. It also gave its nod to the Readjustment of Representation of Scheduled Tribes in Assembly Constituencies of the State of Goa Bill, 2025. After completing the business, the Upper House took up special mentions in which members raised issues of public importance. After that, the House was adjourned for the day.**

**PARLIAMENT- KHADSE-GOYAL**

Minster of State for Youth Affairs and Sports Raksha Khadse slammed opposition for obstructing parliament proceedings. Talking to Akashvani News she said, the National Sports Governance bill 2025 and the National Anti-Doping (Amendment) Bill, 2025 passed by the lok sabha today are crucial for sports and future generations of India.

**BYTE- RAKSHA KHADSE (NSD WHATSAPP GROUP)**

Minister of Commerce and Industry Piyush Goyal accussed opposition MPs to create a baseless controversy over Special Intensive Revision of electoral roll in Bihar. Talking to Media, he said that opposition don't want the Election Commission to fulfill its duty. Mr Goyal added that none of the opposition MPs want any discussion or believe in any constructive outcome.

**EVE SHIVRAJ - CROP INSURANCE**

An amount of 3,900 crore rupees was transferred through DBT to more than 35 lakh farmers of the country as claim payment under Pradhan Mantri Fasal Bima Yojana. In this, an amount of 1,400 crore rupees was transferred to 9 lakh 70 thousand farmers of Rajasthan. In a program organized in Jhunjhunu, Rajasthan, this afternoon, Union minister for Agriculture and Farmers Welfare Shivraj Singh Chauhan transferred this amount by pressing the remote button. Rajasthan Chief Minister Bhajanlal Sharma, Union Minister of State for Agriculture Bhagirath Chaudhary were also present in the program. Addressing the program, the Union Agriculture Minister said that the Narendra Modi government at the Center has made extensive reforms in the crop insurance scheme, as a result of which now even if there is crop loss in a village, the farmer gets an insurance claim. He said that from 2016 till now, the farmers of the country have received an amount of more than 2 lakh 12 thousand crore rupees in the form of crop insurance claim. Mr. Chauhan said that the Central Government is continuously taking decisions to make the farmers prosperous by increasing their income. The Union Minister warned those selling substandard fertilizers and seeds and said that those cheating farmers will not be spared. He said that preparations are underway to bring a new law soon to take strict action against those making and selling substandard fertilizers and seeds.

**SB-Shivraj Singh Chauhan**

Addressing the program, Rajasthan Chief Minister Bhajan Lal Sharma called upon farmers for scientific farming. He said that fertilizers should be used as per need only after testing the soil.

**RIJIJU-OPPOSITION**

Parliamentary Affairs Minister Kiren Rijiju has accused the Opposition of tarnishing the image of Constitutional Bodies like Election Commission and Supreme Court. Addressing media in New Delhi, Mr Rijiju said that though the Election Commission has given permission to 30 opposition MPs to meet the Poll Panel to place their concerns but they did not agree to it and insisted to meet with all the protesting MPs.